చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న లక్ష్మీప్రసన్న, బాతరాజు నర్సింహ, మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు

నాగోల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, తదితరులు

అసమాన పోరాటానికి ప్రతీక ఐలమ్మ

మన్సూరాబాద్, సెప్టెంబర్ 10: వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్, చింతలకుంటలో మంగళవారం చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు బాతురాజు నరసింహ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు, నాయకులు సిద్దగౌని నర్సింహా గౌడ్, దామోదర్‌గౌడ్, చంద్రయ్య, యాదగిరి, ఆంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

నాగోల్‌లో నివాళులర్పించిన ఉప్పల..

నాగోల్ చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రతి కూడలిలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కృష్ణ, చుక్కయ్య, మహేందర్ పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి, తదితరులు

కందుకూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిసున్న రజకాభివృద్ధి సంస్థ నాయకులు

తెగువ చూపిన వీరవనిత..

వనస్థలిపురం: హక్కుల కోసం, దోపిడీ దొరలపై తెగించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న అన్నారు. చాకలి ఐలమ్మ ఐక్య వేదిక అధ్యక్షుడు బాతరాజు నర్సింహ ఆధ్వర్యంలో చింతలకుంటలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చంద్రయ్య, యాదగిరి, ఆంజనేయులు, మల్లేశం పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి..

ఆర్కేపురం: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి తెలిపారు. యువజన నాయకుడు పెద్దపూర సైదులు ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత, మధుసూదన్‌రావు, నల్లేంకి ధన్‌రాజ్, రమేశ్‌నేత, యాదవరెడ్డి, ఎల్లన్న, కల్యాణ్, లింగస్వామిగౌడ్, తికల్, శ్రీశైలం, సాయి, జగదీశ్ తదితరులు ఉన్నారు.

ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి..

కందుకూరు: చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని రజకాభివృద్ధి సంస్థ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సోమరాజు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి రజకాభివృద్ధి సంస్థ మండల అధ్యక్షుడు అక్కెనపల్లి శ్రీనివాస్‌తో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు మల్లేశ్, మొగిల్ల కిషన్, సురేందర్, కృష్ణ, రమేశ్, నర్సింహ, జనార్దన్, సత్తయ్య, వెంకటేశ్, నరేశ్, గణేశ్, బాల్‌రాజ్, బాలకృష్ణ, రమేశ్, శ్రీకాంత్, అంజయ్య పాల్గొన్నారు.

మేయర్ చిగిరింత రాజీనామా చేయాలి

- ఐదు వేల గజాల పార్కు స్థలం కబ్జా చేసిన మేయర్ పారిజాత భర్త
- 23 ప్లాట్లు చేసి.. రూ.15 కోట్లకు విక్రయించాడు
- పార్కు స్థలంలో అధికారులు అనుమతులెలా ఇచ్చారు..?
- కబ్జాపై మేయర్, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు
- విలేకరుల సమావేశంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి వెల్లడి

బడంగ్‌పేట, సెప్టెంబర్10: పార్కు స్థలాలను, ఓపెన్ ప్లేస్‌లను కాజేయడానికి తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లు గడిస్తున్న బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత భర్త నర్సింహారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ పార్టీ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లో సర్వే నంబర్ 743,746,747,748,749లో సుమారు 5000 గజాల పార్కు స్థలం ఉన్నదన్నారు. మేయర్ డివిజన్‌లో పార్కులు కబ్జా చేస్తుంటే అధికారులు మేయర్ భర్తకు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. పక్కన ఉన్న పొలం చూపించి.. 23 ప్లాట్లను ఒకేరోజు రిజిస్టేషన్ చేసి రూ.15 కోట్లకు విక్రయించాడని తెలిపారు. నర్సింహారెడ్డి మాటలు నమ్మిన అధికారులు.. గుడ్డిగా ఇంటి అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పార్కు స్థలంలో టీఎస్ బీపాస్ నుంచి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పార్కు స్థలంపై చర్యలు తీసుకోవాలని మేయర్ చిగిరింత పారిజాతకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులకు సమాచార హక్కు చట్టం కింద వివరాలు ఇవ్వాలని ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మేయర్ భర్త నర్సింహారెడ్డి తెరవెనుక ఉండి అధికారులతో లోపాయకార ఒప్పందాలు పెట్టుకొని పార్కు స్థలాలను కాజేసే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్పొరేటర్లు ఎవరు కూడా నోరు మెదపక పోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల ద్వారా సమాచారం తీసుకురావడం జరిగిందన్నారు. పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రెండు నెలల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మేయర్ భర్త నర్సింహారెడ్డి చేస్తున్న కబ్జాలకు నైతిక బాధ్యత వహిస్తూ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రాజీనామా చేయాలని వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చెరుకుపల్లి వెంకట్ రెడ్డి

ప్రశాంతంగా టీజీ సెట్ పరీక్షలు ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్-2024 పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. రోజూ రెండు సెషన్లలో మూడు రోజుల పాటు ఈ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్ష ప్రశ్నాపత్రం సెట్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణ విడుదల చేశారు. మొత్తం పరీక్షలకు 33,764 మంది దరఖాస్తు చేసుకున్నారని సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనగేశ్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, ప్రొఫెసర్లు సయీదా తలత్ సుల్తానా, కరుణ సాగర్, చెన్నప్ప, టీజీ సెట్ మాజీ మెంబర్ సెక్రెటరీలు ప్రొఫెసర్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రొఫెసర్ నకులారెడ్డి, ప్రొఫెసర్ యాదగిరిస్వామి, ప్రొఫెసర్ యాదవరావు, ప్రొఫెసర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీఏ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని బీసీఏ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరు వారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని ఎంఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండు, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 19వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 26వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంగ్లిష్ టీచింగ్'పై వర్క్‌షాప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ (ఈఎల్‌టీసీ)లో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంగ్లిష్ టీచింగ్'పై వర్క్‌షాప్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యేందుకు ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లిష్ బోధిస్తున్న ఉపాధ్యాయులు అర్హులని చెప్పారు. ఈనెల 23 నుంచి ఆరు రోజుల పాటు రోజూ రెండు గంటలు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లిష్ బోధనలో వస్తున్న అధునాతన సాంకేతికతను ఉపాధ్యాయులకు అందించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇతర వివరాలకు 99635 28516, 99496 20779, 93930 59033 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 10: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులైన బీహెచ్‌ఎంసీటీ, బీసీటీసీఏ కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

వైష్ణవినగర్ కాలనీలో పార్వతి పుత్ర గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. - ఎల్బీనగర్, సెప్టెంబర్ 10



మలక్‌పేట హరిహర క్షేత్రం మైసమ్మ దేవస్థానంలోని వరసిద్ధి వినాయక స్వామికి పదిలక్షల గరికతో విశేష అర్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు.

చిత్రంలో పదిలక్షల గరిక అలంకరణలో వరసిద్ధి వినాయక స్వామి. - సైదాబాద్, సెప్టెంబర్ 10

గణపతి బప్ప మోరియా

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని వాడవాడలా గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్నారు. బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో కొలువుదీరిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.



సరూర్‌నగర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, తదితరులు. - ఆర్కేపురం, సెప్టెంబర్ 10



సహార అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న కాలనీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, అడహక్ కమిటీ సభ్యులు తులసమ్మ, వెంకట్‌రెడ్డి, మంటు కేసరి, కాలనీవాసులు ప్రకాశ్, శీనయ్య తదితరులు. - మన్సూరాబాద్, సెప్టెంబర్ 10

ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీవాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకొని పూజలు చేసిన డీసీ సుజాత దంపతులు, కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్, తదితరులు - ఆర్కేపురం

పాతబస్తీ యువతకు నైపుణ్యం నేర్పించాలి

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ అధికారులతో ఎమ్మెల్యేలు బలాల, మజీద్ హుస్సేన్

సైదాబాద్, సెప్టెంబర్ 10: తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జ్ కార్యాలయం అధికారులతో మలక్‌పేట, నాంపల్లి ఎమ్మెల్యేలు అహ్మద్ బలాల, మజీద్ హుస్సేన్ సమావేశమయ్యారు. మంగళవారం సాయంత్రం మసాబ్ ట్యాంక్‌లోని అధికారులను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాతబస్తీ పరిధిలో స్కిల్ టాస్క్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. పాతబస్తీ పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా శిక్షణ ఇవ్వటంతోపాటు వివిధ రంగాల్లో యువతకు స్కిల్స్ వారికి నైపుణ్యం పెంపొందించాలన్నారు. అదే విధంగా నైపుణ్యం పొందిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించటంతోపాటు పారిశ్రామికవేత్తలు ఎదగటానికి అసరమైన మార్గాలను చూపించాలన్నారు. పాతబస్తీలో నిరుద్యోగ యువతను ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సైదాబాద్, సెప్టెంబర్ 10: ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. మంగళవారం ఫంజేషాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా నేపథ్యంలో పేదలు ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 30మంది లబ్ధిదారులకు రూ.30,12,500 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న డీఈవో సుశీందర్‌రావు

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

చంపాపేట, సెప్టెంబర్ 10: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) సుశీందర్‌రావు తెలిపారు. చంపాపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో.. ఉపాధ్యాయులు అజితా వెంకట్రామ్‌రెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో ప్రధానోపాధ్యాయుడు మంచిరెడ్డి అనంతరెడ్డి ఉపాధ్యాయ బృందం పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం డీఈవో సుశీందర్‌రావు, ఎంఈవో బాసునాయక్‌తో కలిసి డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం దాతలు అజితా వెంకట్రామ్‌రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ ఎడమ మాధవరెడ్డి, పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గజ్జెల జనార్దన్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిరెడ్డి కృష్ణారెడ్డి, పాఠశాలు ఉపాధ్యాయులు పురేందర్‌రెడ్డి, రజిత, జ్యోతి, డి.వినయ్‌కుమార్, కావ్య, సుదేష్ణ, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సమాజ్ వాదీ పార్టీ మండల అధ్యక్షుడిగా రమేశ్

కందుకూరు, పెప్టెంబర్ 10: సమాజ్ వాదీ పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడిగా పౌడిపాల రమేశ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి కటికల శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ నాయకులు కోటేశ్వర్, వెంకటేశ్, అంజయ్య, అజయ్, నర్సింహ, యాదగిరి, సాయిబాబ పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్లమంటూ హోటల్‌లో తనిఖీలు

పోలీసులు చేరుకునే లోపు వెళ్లిపోయిన మహిళలు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 10: ఫుడ్ ఇన్‌స్పెక్టర్లమంటూ ఇద్దరు మహిళలు హోటల్‌లో తనిఖీలు చేపట్టారు. మహిళల ప్రవర్తనపై అనుమానాలు కలుగడంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వగా.. పోలీసులు చేరుకునే లోపు అక్కడి నుంచి ఇద్దరు మహిళలు ఉడాయించారు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎల్బీనగర్, చింతలకుంటలోని కృతంగా రెస్టారెంట్‌కు మంగళవారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో సుమారు యాభై సంవత్సరాలు ఉన్న ఇద్దరు మహిళలు వచ్చారు. సూప్ ఆర్డర్ ఇచ్చి తాగిన అనంతరం నేరుగా కిచెన్‌లోకి వెళ్లారు. తాము ఫుడ్ ఇన్‌స్పెక్టర్లమంటూ పరిచయం చేసుకుని.. హోటల్‌లో నాణ్యత లేని ఫుడ్ అందిస్తున్నారని, చైల్డ్ లేబర్‌తో పని చేయిస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందని అందుకే తనిఖీ చేస్తున్నామని తెలిపారు. మహిళల ప్రవర్తన పట్ల అనుమానం రావడంతో హోటల్ మేనేజర్ ఎల్బీనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకునే లోపు ఇద్దరు మహిళలు అక్కడి నుంచి వెళ్లి పోయారు. కాగా ఈ విషయంపై కృతంగా హోటల్ సిబ్బంది ఎల్బీనగర్ పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. హోటల్ యాజమాన్యం ఫిర్యాదు చేసినట్లయితే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతామని పోలీసులు తెలిపారు. కొస మెరుపు ఏంటంటే వెళ్తూ.. వెళ్తూ తాగిన సూప్‌కు డబ్బులు చెల్లించి వెళ్లారు సదరు మహిళలు.

నిమజ్జన ఏర్పాట్లకు నిధులు కేటాయించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 10: వినాయక నిమజ్జనాల కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విమర్శించారు. వినాయక నిమజ్జనాల కోసం చెరువులు, కొలనులకు వచ్చే మార్గాల్లో వెంటనే గుంతలను పూడ్చి, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, కొలనులు, చెరువుల వద్ద వీధి దీపాలను ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం జోనల్ కమిషనర్ హేమంత కేశవ్‌పాటిల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్ద చెరువులోని కొలనుకు వచ్చే మార్గంలోని మల్లికార్జుననగర్, సాయినాథ్‌కాలనీ, చంద్రపురికాలనీ, హయత్‌నగర్ బొమ్మలగుడి తదితర మార్గాల్లో గుంతలమయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కొలనులు, చెరువుల వద్ద కనీసం వీధి దీపాలను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని వినాయక నిమజ్జనాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.

పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని జడ్పీకి వినతి

వనస్థలిపురం, సెప్టెంబర్ 10: పలు కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత డ్రైనేజీలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాలకు దెబ్బతిన్న అంతర్గత, ప్రధాన రహదారులకు మరమ్మతులు చేయించాలని కోరారు. కొన్ని చోట్ల నూతన రహదారులు నిర్మించాల్సి ఉందన్నారు. వీధి లైట్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని వివరాలను వినతిపత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో హరిందర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, యాదవరెడ్డి, సతీశ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

కందుకూరు, సెప్టెంబర్ 10: పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోతు సరిత తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించి.. పరిసరాలు, మరుగుదొడ్లు, వంట గదులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాస్టల్‌లో నివాసం ఉంటున్న విద్యార్థులు జాగ్రతగా ఉండాలని.. అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అర్చన, ప్రిన్సిపాల్ భార్గవి, ఆశావర్కర్ అనిత, ఉపాధ్యాయుల